పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావు

అత్తాపూర్: శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావు కోరారు. సులేమాన్‌నగర్ డివిజన్‌లో శుక్రవారం స్థానికులకు అవగాహన సదస్సును నిర్వహించారు. రానున్న రంజాన్ పండగను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ పండుగలను ఆనందోత్సాహాల మధ్య ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు.

నేడు 'సెయింట్ ఆన్స్'లో నేషనల్ యూత్ పార్లమెంట్ పోటీలు

గోల్కొండ: మెహిదీపట్నం సంతోష్‌నగర్ కాలనీలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో 17వ నేషనల్ యూత్ పార్లమెంట్ 2024–25 పోటీలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ఏ.విజయరాణి తెలిపారు. భారత రాజ్యాంగం, భారత పార్లమెంట్‌పై విద్యార్థినులకు అవగాహన పెంపొందించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు జడ్జీలుగా డాక్టర్ జాన్‌సన్, సయ్యద్ అజీజ్‌పాషా, డాక్టర్ పి.వెంకటరమణ వ్యవహరిస్తారని, ఉదయం 10:30 గంటలకు కళాశాలలోని సెయింట్ జోషెఫ్స్ ఆడిటోరియంలో జరుగుతాయని ఆమె తెలిపారు.

యువకులు క్రమశిక్షణతో మెలగాలి

గోల్కొండ: రంజాన్ మాసంలో శుక్రవారం ప్రార్థనలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ఆల్ ఇండియా ఖీరత్ కమిటీ అధ్యక్షుడు కారీ సయ్యద్ మతీన్ అలీషా ఖాద్రీ అన్నారు. గోల్కొండ రిసాల బజార్‌లోని అక్తరీ మసీదులో శుక్రవారం సందర్భంగా ఆయన ముస్లింలకు ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశం ఎన్నో కులాలు, మతాల ప్రజల కలయికతో విశిష్ట గుర్తింపు పొందిందన్నారు. తమ తమ కుల ఆచారాలను పాటిస్తూ దేశ ప్రజలు పండుగలను జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం స్ఫూర్తితో యువకులు క్రమశిక్షణతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఫిర్యాదు



రేవంత్‌రెడ్డిపై ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అబిడ్స్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని గోషామహల్ బీఆర్‌ఎస్ నాయకులు షాహినాయత్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం బీఆర్‌ఎస్ నేతలు ఆశీష్‌కుమార్ యాదవ్, కోల్ల ప్రదీప్‌కుమార్, శివరాజ్, శ్రీనివాస్, అనిల్‌కుమార్, విజయ్ ముదిరాజ్, ఇతర నాయకులు ఇన్‌స్పెక్టర్ రవీందర్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.

జోరుగా ఇఫ్తార్ విందులు



ఇఫ్తార్ విందులో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

గోల్కొండ: షేక్‌పేట్‌లోని మజీద్ తౌహీద్‌లో జరిగిన ఇఫ్తార్ విందుకు హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ హాజరయ్యారు. మజీదు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ కార్పొరేటర్ మహ్మద్ రాషేద్ ఫరాజుద్దీన్, మజ్లిస్ నాయకులు మహ్మద్ ముస్తాఫా, మసీదు నిర్వహణ కమిటీ ప్రతినిధులు, స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులకు ఎంతో ప్రాధాన్యం..

చార్మినార్: రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు స్నేహ స్వభావాన్ని పెంపొందిస్తాయని ఎంబీటీ అధికార ప్రతినిధి అంజదుల్లాఖాన్ అన్నారు. హజ్రత్ బుర్హనా షరీఫ్ దర్గా వద్ద శుక్రవారం జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడుతూ..వివిధ రాజకీయ పార్టీలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ముస్లింలకు ఇఫ్తార్ విందును అందజేస్తూ వారిపట్ల తమకున్న సోదర భావాన్ని చాటిచెబుతున్నారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.



పుప్పాలగూడ తిరుమలహిల్స్ కాలనీలో ..



శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు...



సెక్రటరియేట్ కాలనీలో..

హోలీ.. జాలీ



పుప్పాలగూడ గోల్డన్ ఓరియల్‌లో..

హోలీ సంబురాలు రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నాపెద్ద అనే తేడా లేకుండా యువతీయువకులు, చిన్నారులు, సీనియర్ సిటిజన్స్ సైతం సంబరాల్లో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు.

– రాజేంద్రనగర్ జోన్ బృందం



బుద్వేల్‌లో..



హైదర్‌గూడలో...



పెద్దతాళ్లకుంటలో హోలీ ఆడుతున్న చిన్నారులు



పారిశుద్ధ్య కార్మికులతో బీజేపీ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి



మార్కండేయ నగర్‌లో హోలీ ఆడుతున్న యువకులు



శంషాబాద్‌లో మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్..



రాజేంద్రనగర్ పోచమ్మబస్తీలో..



కామ దహనం చేస్తున్న కాలనీవాసులు



భవానీ కాలనీలో..



వినాయకనగర్ కాలనీలో..



పద్మశ్రీ హిల్స్ కాలనీలో హోలీ ఆడుతున్న యువకులు



అలకాపూర్ టౌన్‌షిప్‌లో సీనియర్ సిటిజన్స్



పుప్పాలగూడలో..



ఉప్పర్‌పల్లిలో..

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు



మణికొండ: విద్యుత్ సబ్‌స్టేషన్‌ల నుంచి 11కేవీ ఫీడర్‌లలో ఏబీ కేబుల్ వేసే పనులను చేపడుతున్నందున శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు పలు ఫీడర్‌ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు మణికొండ ఏఈ సంతోష్‌కుమార్ తెలిపారు. అలకాపూర్ రోడ్డు నెంబర్ 1, 2, సెక్టార్ 2ఎ, 2బి, 2సి, ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, పుప్పాలగూడ శివాలయం, అలకాపూర్ టౌన్‌షిప్ రోడ్డు నెంబర్ 3 నుంచి 13 వరకు, పుప్పాలగూడ గ్రామం, మారుతీనగర్, దుర్గానగర్, రాఘవేంద్ర కాలనీ, గోల్డెన్ ఓరియన్, మానస అపార్ట్‌మెంట్స్, ఎల్‌ఐసీ కాలనీ, అలకాపూర్ టౌన్‌షిప్ రోడ్డు నెంబర్ 8 ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నార్సింగి ఏఈ పరిధిలో...

కొత్త విద్యుత్ సర్వీసులు విడుదల చేస్తున్నందున శనివారం పలు ఫీడర్లలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు నార్సింగి ఏఈ మణికంఠ తెలిపారు. ఇబ్రహీంబాగ్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 1.30 నుంచి 2 గంటల వరకు రాందేవ్‌గూడ, వన్‌మోర్‌నగర్, నెక్నాంపూర్ గ్రామం, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఈవీవీ కాలనీ, పోయనీర్ ఎస్టేట్, వెంకటేశ్వరకాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వాసవి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 2.30 గంటల వరకు వైఎస్సార్ కాలనీ, వెంకటేశ్వరకాలనీ, పాషకాలనీ, అలిజాపూర్, ఈవీవీ కాలనీ, ఇబ్రహింబాగ్, ఫెయిర్‌ఫీల్డ్ కాలనీలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. కోకాపేట సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 1.30 గంటల వరకు 250 గజాల కాలనీ, గోల్డన్‌మైల్, బాబుఖాన్ విల్లాస్, గ్రాండ్ ఇన్రాటెక్ విల్లాస్, దంతు స్వీట్ హౌస్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు. నార్సింగి మార్కెట్ యార్డు సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఫెయిర్‌ఫీల్డ్ కాలనీ, ఈవీవీ కాలనీ, పాయనీర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన వివరించారు.

యూనివర్సిటీ ఫీడర్ పరిధిలో...

రాజేంద్రనగర్: యూనివర్సిటీ విద్యుత్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. గోల్డెన్ సిటీ, డైమండ్ సిటీ, బెస్ట్ ప్రైజ్, కంద్రి హిల్స్, శ్రీదేవి కాలనీ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 2.30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

ఇస్కాన్‌లో చైతన్య మహాప్రభుకు ప్రత్యేక పూజలు

- హరే కృష్ణ నామస్మరణలతో మార్మోగిన అత్తాపూర్ ఆలయం
- ఆధ్యాత్మిక ప్రవచనాలు.. వేలాదిగా పాల్గొన్న భక్తులు

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ చైతన్య మహాప్రభు 539వ ఆవిర్భావ తిథి అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా అత్తాపూర్‌లోని ఇస్కాన్ ఆలయం హరే కృష్ణ నామ జపంతో మార్మోగిపోయింది. కార్యక్రమంలో ఐదు వేల మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 7.30 గంటలకు దర్శన హారతి నిర్వహించారు. 8 గంటల నుంచి శ్రీ చైతన్య మహాప్రభు లీలలపై ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగాయి. సాయంత్రం మహా అభిషేకం, చప్పన్ భోగ్ నైవేద్యం, గౌర హారతి అందించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 2 వేల మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయం వేదికగా ఇస్కాన్ వ్యవస్థాపక ఆచార్య ఎ.సి.భక్తివేదాంత స్వామి ప్రభుపాద మార్గదర్శకత్వంలో సేంద్రియ వ్యవసాయ ప్రాజెక్టుల అభివృద్ధి, గో సంరక్షణ, భగవద్గీత, భాగవతం వంటి వేద పుస్తకాల పంపిణీ చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు.





వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



హోమం నిర్వహిస్తున్న పండితులు

రాయదుర్గం: నానక్‌రాంగూడ ఔటర్‌రింగురోడ్డు సర్వీస్ రోడ్డులో వెలిసిన అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఆలయంలో ఉదయం ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, అలంకారం చేశారు. అనంతరం ఆలయంలో నూతనంగా దక్షణామూర్తి, రాధాకృష్ణులు, దత్తాత్రేయ స్వామి, వారాహి మాత విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలను అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం పలు హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ గౌడ్, ప్రముఖ యాంకర్ సుమ, డాక్టర్ శిరీష, డీసీపీలు శ్రీదేవి, సింధు, యాదయ్య, ఆలయ నిర్వాహకులు జక్కుల యాదవరావు పాల్గొన్నారు.

మక్కా మసీదులో యౌముల్ ఖురాన్ సభ

శాలిబండ: ముస్లింలు రంజాన్ మాసాన్ని ఎంతో పవిత్ర మాసంగా భావిస్తారని..ఈ మాసంలో ప్రతి ముస్లిం నమాజ్, తరాబిలో ఖురాన్ చదవాలని సయ్యద్ షా నజ్మాలుద్దీన్ ఖాద్రీ అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రెండో శుక్రవారం సందర్భంగా మక్కా మసీదులో సామూహిక ప్రార్థనల అనంతరం ఆలిండియా సున్నీ ఉలామా బోర్డు ఆధ్వర్యంలో యౌముల్ ఖురాన్ సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నజ్మాలుద్దీన్ ఖాద్రీ మాట్లాడుతూ..రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ ఉపవాస దీక్షలు ఉంటూ దాన ధర్మాలు చేయాలన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

గన్‌ఫౌండ్రీ: పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేని సర్కిల్–16 డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ బాబు అన్నారు. గురువారం రవీంద్రభారతిలో ఉజ్వల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెల్లవారేలోగా తమ విధులను నిర్వర్తించి నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ, బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి, సంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నార్సింగిలో బీఆర్‌ఎస్ నేతల ఆందోళన



అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నం
- అడ్డుకున్న పోలీసులు

మణికొండ: అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న బీఆర్‌ఎస్ నాయకులను మాట్లాడకుండా గొంతు నొక్కటంతో పాటు మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేయటంపై ఆ పార్టీ నాయకులు పార్టీ అధిష్ఠానం పిలుపుతో శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా నార్సింగి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు కె.విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నార్సింగిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నంచటంతో పోలీసులు అడ్డుకున్నారు. దాంతో వారు రోడ్డుపైకి వచ్చి రాస్తారోకో చేసేందుకు యత్నించారు. పోలీసులు వారిని పక్కకు తప్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిపై అసెంబ్లీలో నిలదీస్తే బీఆర్‌ఎస్ పార్టీ గొంతునొక్కుతుందన్నారు. సభ్యులను సస్పెండ్ చేయటంతో అసెంబ్లీలో ప్రజల సమస్యలు, ఎన్నికల హామీలపై మాట్లాడే అవకాశం లేకుండా చేస్తున్నారన్నారు. నాయకులు గణేష్‌ముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, నరసింహా, కార్తీక్, మల్లేష్, దర్శన్, ఉదయ్‌కుమార్, అనిల్, లక్ష్మణ్, మాణిక్యం, శ్రీనివాస్‌కుమార్, జైపాల్, రజినీకాంత్, అనిల్‌రాజు, ఏసుదాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.